# టీ-మీడియా
మెయిన్

సామాజికం.. ప్రజల పక్షం...

www.tmedia.net.in
10 ANNIVERSARY Celebration

సంపుటి : 8
సంచిక : 206
పేజీలు : 3

మంగళవారం 24 ఫిబ్రవరి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



డిజిటల్ మీడియా మిత్రులకు ఆహ్వానం

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన డిజిటల్ మీడియా ఇతిక్స్ కోడ్ 2021 అమలు కోసం, మన ఆత్మ గౌరవం కోసం, జర్నలిస్టులుగా గుర్తింపు కోసం, ఖమ్మం గడ్డ నుండి ఉద్యమానికి కార్యాచరణ చేద్దాం

సమిష్టిగా చర్చించి కార్యక్రమం రూపొందిద్దాం

ఇట్లు
టీ-మీడియా కుటుంబం
తెలుగు డిజిటల్
సెల్ : 8919710365


# మెట్రో స్వాధీనం.. వైద్య రంగంలో భారీ మార్పులు

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

**టీ మీడియా, ఫిబ్రవరి 23, హైదరాబాద్ బ్యూరో :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో రాష్ట్ర పురోగతికి సంబంధించి పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ మెట్రో రైలు వ్యవహారం, వైద్య విధాన పరిషత్‌లో మార్పులు , భూ కేటాయింపులపై కేబినెట్ ముద్ర వేసింది. ఈ కేబినెట్ సమావేశంలో తీసుకున్న అత్యంత కీలక నిర్ణయం హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించింది. ప్రస్తుతం ఎల్ అండ్ టీ సంస్థ నిర్వహణలో ఉన్న మెట్రోను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించింది. ప్రజారవాణాను మరింత బలోపేతం చేసే దిశగా, ప్రైవేట్ భాగస్వామ్యం నుంచి మెట్రోను ప్రభుత్వ పరిధిలోకి తీసుకురావాలని కేబినెట్ నిర్ణయించింది.×అఽఱఖ: ఇరాన్‌లోని భారతీయులకు హై అలర్ట్.. వెంటనే దేశం విడిచి రావాలని కేంద్రం ఆదేశం!రాష్ట్రంలోని వైద్య రంగంలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. 'తెలంగాణ వైద్య విధాన పరిషత్' పేరును ఇకపై 'డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్'లిలిగా మారుస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మార్పుతో పాటు, ఇప్పటివరకు పరిషత్ పరిధిలో ఉన్న ఉద్యోగులను పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని






నిర్ణయించారు. దీనివల్ల వేలమంది వైద్య సిబ్బందికి లబ్ధి చేకూరనుంది. రాజకీయ పార్టీల బలోపేతానికి సంబంధించి కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల నిర్మాణానికి భూమిని కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.మరికొన్ని కీలక భూ కేటాయింపులపై కూడా కేబినెట్ స్పష్టతనిచ్చింది. ఖమ్మం జిల్లాలో టీటీడీ ఆలయ నిర్మాణం లేదా ఇతర ఆధ్యాత్మిక సేవల కోసం 20 ఎకరాల భూమిని కేటాయించారు. మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరులో కొత్తగా జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కాలేజీ నిర్మాణానికి గాను 70 ఎకరాల భారీ కేటాయింపుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పరిపాలనా సౌలభ్యం కోసం , రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం తీసుకున్న ఈ నిర్ణయాలు తక్షణమే అమలులోకి రానున్నాయి.


**2027లో జనగణన ప్రక్రియ**

కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన జనగణన 2027ను చేపట్టేందుకు రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లపై మంత్రివర్గం చర్చించినట్లు సమాచారం. రెండో దశ జనగణన ప్రక్రియ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో చేపడతారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం తొలి విడత జరిగే ఇండ్ల గణన (హౌజ్ లిస్టింగ్ ఆపరేషన్) రాష్ట్రంలో మే 11వ తేదీన ప్రారంభించి జూన్ 9 వరకు చేపట్టేందుకు ఏర్పాట్లు చేసినట్లు చీఫ్ సెక్రెటరీ రామకృష్ణరావు వివరించారు. హౌజ్ లిస్టింగ్?కు కేంద్రం నిర్దేశించిన 34 ప్రశ్నల నమూనాను వివరించారు. రాష్ట్రంలో ఎన్యుమరేటర్లతో పాటు నోడల్ ఆఫీసర్లు మొత్తం 89 వేల మంది ఉద్యోగులు జన గణన ప్రక్రియలో పాలుపంచుకుంటారు.

## 300 మీటర్ల దిగువన నదిలో పడిన బస్సు

### 18 మంది దుర్మరణం

**టి మీడియా, ఫిబ్రవరి 23, ధాడింగ్ :**



పొరుగు దేశం నేపాల్ లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ధాడింగ్ జిల్లా లో ఓ ప్రయాణికుల బస్సు అదుపుతప్పి రోడ్డుకు 300 మీటర్ల దిగువన లోయలో ప్రవహిస్తున్న త్రిశూలి నది లో పడిపోయింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న 18 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో 26 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రులకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్న వారిని మెరుగైన చికిత్స కోసం ఖాట్మండు ఆస్పత్రికి తీసుకెళ్లారు.బస్సు పొఖారా నుంచి ఖాట్మండుకు వెళ్తుండగా సోమవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 44 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే నేపాల్ పోలీసులు, ఆర్మీ, సాయుధ బలగాలు ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బస్సు లోతైన లోయలో పడిపోవడం, లోపల బాగా చీకటిగా ఉండటంతో రెస్క్యూ ఆపరేషన్ క్లిష్టంగా మారింది. ఈ ప్రమాదంలో మరణించిన వారిలో ఆరుగురు మహిళలు, 12 మంది పురుషులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. వారిలో ఒక మహిళ, ఒక పురుషుడు న్యూజిలాండ్ దేశానికి చెందిన పర్యాటకులుగా గుర్తించారు. గాయపడిన 26 మందిలో కూడా పలువురు విదేశీ టూరిస్టులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదానికిగల కారణాలు తెలియాల్సి ఉంది. కాగా, అతివేగం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు.

## మోస్ట్ వాంటెడ్ డ్రగ్ మాఫియా డాన్

- ఎల్ మెంచో హతం

**టి మీడియా, ఫిబ్రవరి 23, జాలిస్కో:**






మెక్సికో లో మోస్ట్ వాంటెడ్ డ్రగ్ మాఫియా డాన్ నెమెసియో రూబెన్ ఒసెగుయెరా (అలియాస్) 'ఎల్ మెంచో హతమయ్యాడు. ఆదివారం జరిగిన ఆపరేషన్‌లో మెంచోను మట్టుబెట్టినట్లు మెక్సికో ఆర్మీ వెల్లడించింది. అయితే ఈ ఘటన మెక్సికో వ్యాప్తంగా హింసాత్మక ఘటనలకు తెరలేపింది. ఎల్ మెంచో అనుచరులు దేశంలోని పలు రాష్ట్రాల్లో హింసకు పాల్పడ్డారు. వాహనాలను, దుకాణ సముదాయాలను తగులబెట్టారు.కాగా, 59 ఏళ్ల ఎల్ మెంచోను పట్టుకోవడం కోసం మెక్సికో సైన్యం ఆదివారం స్పెషల్ ఆపరేషన్ చేపట్టింది. అమెరికా నిఘావర్గాల సమాచారం మేరకు జాలిస్కో రాష్ట్రంలోని తపాల్ప పట్టణంలో అతడు దాగి ఉన్న ప్రాంతాన్ని చుట్టుముట్టింది. ఈ క్రమంలో మెంచో అనుచరులు సైనికులపై కాల్పులకు పాల్పడ్డారు. దాంతో సైన్యం ఎదురుదాడి చేసింది. ఈ భీకర ఆపరేషన్‌లో మెంచో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని సైనికులు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. ఈ విషయాన్ని మెక్సికో సైన్యం వెల్లడించింది.మెక్సికో సైన్యం చేపట్టిన ఆపరేషన్‌లో ఎల్ మెంచోతోపాటు అతడి ముఠాకు చెందిన మరో ఆరుగురు కూడా మరణించినట్లు అధికారులు తెలిపారు. అయితే మెంచోను అంతం చేయడానికి ప్రతీకారంగా అతడి అనుచరులు మెక్సికోలోని పలు రాష్ట్రాల్లో హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారు. పలు ప్రాంతాల్లో వాహనాలను తగలబెట్టారు. రహదారులను దిగ్బంధించారు. సూపర్ మార్కెట్లు, బ్యాంకులకు నిప్పంటించారు. ఆందోళనలను అణిచివేసేందుకు సైన్యం బలగాలను భారీగా మోహరించింది. దాంతో మెక్సికోలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కాగా, ఎల్ మెంచో 2009లో జాలిస్కో న్యూ జనరేషన్ కార్టెల్ అనే మాదకద్రవ్యాల ముఠాను స్థాపించాడు. దానిద్వారా దశాబ్ద కాలంలో మెక్సికోలోనే అత్యంత శక్తిమంతమైన నేర సిండికేట్‌గా మారాడు. అమెరికాకు ప్రధాన డ్రగ్స్ అక్రమ రవాణాదారుగా ఎదిగాడు. జాలిస్కో కార్టెల్‌ను అగ్రరాజ్యం ఉగ్ర సంస్థగా పరిగణించింది. మెంచో తలపై 15 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.136 కోట్లు) రివార్డు ప్రకటించింది. ఇదిలావుంటే ఎల్ మెంచోను అంతమొందించడంపై వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీ స్పందించారు. ఎల్ మెంచోను పట్టుకోవడం కోసం మెక్సికో ప్రభుత్వానికి అమెరికా ఇంటెలిజెన్స్ సహకారం అందించిందని తెలిపారు. మెంచో తమ దేశానికి ఫెంటనిల్‌ను అక్రమంగా తరలిస్తున్నాడని, అలాంటి నార్కో టెర్రరిస్ట్‌లను అగ్రరాజ్యం ఎన్నటికీ సహించబోదని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీ తన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కాగా మెక్సికోలో అల్లర్ల నేపథ్యంలో అక్కడి భారత పౌరులకు మన ప్రభుత్వం అడ్వైజరీ జారీచేసింది. ప్రస్తుత హింసాత్మక పరిస్థితుల దృష్ట్యా మెక్సికోలోని భారత పౌరులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని, సాయం కోసం ఎంబసీని సంప్రదించాలని సూచించింది.

## మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు సాయం

- అసెంబ్లీలో ప్రకటించిన సీఎం చంద్రబాబు

**టి మీడియా, ఫిబ్రవరి 23, రాజమహేంద్రవరం :**



రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్?లో స్థానికులు అస్వస్థతకు గురైన ఘటనపై సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటన చేశారు. ఈ ఘటన చాలా బాధాకరమన్నారు. లాలాచెరువు ప్రాంతంలో నలుగురు చనిపోయారని, 8 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. వరలక్ష్మి డెయిరీకి చెందిన కల్తీ పాల వల్లే పలువురు అస్వస్థతకు గురైనట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయిందని పేర్కొన్నారు. సెక్షన్ 194 కింద బాధ్యులపై కేసు నమోదు చేశామన్నారు.అంతకుముందు కల్తీ పాల కారణంగా అనారోగ్యం బారిన పడిన ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైద్యారోగ్య శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారు. అనారోగ్యం బారిన పడిన, మరణించిన ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం బాధితులకు అందుతున్న వైద్యసాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు వివరించారు. చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యసాయం అందించాలని సీఎం సూచించారు.రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో విక్రయదారులు 106 ఇళ్లకు పాలు పంపిణీ చేస్తున్నారని అధికారులు వివరించారు. పాలు వినియోగించిన కుటుంబాల్లోని 75 మంది నుంచి శాంపిల్స్ సేకరించామని అధికారులు తెలిపారు. మిగిలిన అందరి నుంచి శాంపిల్స్ తీసుకుంటున్నామన్నారు. పాల నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపామని అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలతో పాటు ర్యాపిడ్ టెస్ట్ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామని అధికారులు వివరించారు. ఫలితాల అనంతరం విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు రాజమహేంద్రవరం వెళ్లాలని ఆదేశించారు.ఇంటింటి సర్వే కొనసాగుతోంది: రాజమహేంద్రవరంలో అనూరియా (మూత్రం ఆగిపోవడం) మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటివరకు నలుగురు మృతి చెందినట్లు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వెల్లడించారు. కిడ్నీ సంబంధిత సమస్యలతో కొంతమంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారన్నారు. ఆరోగ్యశాఖ, నగరపాలక అధికారులు ఇంటిటా సర్వే చేపట్టినట్లు క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు.కల్తీ పాలన ఆరోపణల నేపథ్యంలో పాలు పోసే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. 42 మంది రైతుల నుంచి పాల సేకరణ జరుగుతోందని, పశువులు, వాటి ఆహారం శాంపిల్స్ సేకరించినట్లు కీర్తి చేకూరి చెప్పారు. పాల వ్యాపారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. పాలు, పెరుగు శాంపిళ్లను ఫుడ్ సేఫ్టీ విభాగం సేకరించిందని అన్నారు. స్థానికుల్లో ఏ లక్షణాలున్నా కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ భరోసానిచ్చారు. ఏ లక్షణాలున్నా 94940 60060 ద్వారా కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయవచ్చునని కలెక్టర్ తెలిపారు.

## లంచం, అవినీతే సీఎం అసలైన స్నేహితులు

- స్టాలిన్‌పై విజయ్ ఫైర్

**టి మీడియా, ఫిబ్రవరి 23 , వెల్లూరు :**


తమిళనాడు రాజకీయాల్లో ఎన్నికల వేడి పెరుగుతున్న వేళ, నటుడిగా స్టార్‌డమ్ సాధించి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్ అధికార పార్టీ డీఎంకేను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్?పై తీవ్ర ఆరోపణలు గుప్పిస్తూ, ఆయన అసలైన స్నేహితులు లంచం, అవినీతి, స్వార్థ రాజకీయాలేనని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

**మార్పు ఎక్కడుంది?**

వెల్లూరులో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన విజయ్, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రచారం పూర్తిగా నాటకమని అన్నారు. "రాష్ట్రాన్ని సూపర్‌స్టార్ స్టేట్ చేశామని చెబుతున్నారు. కానీ ప్రజల జీవన స్థాయిలో మార్పు ఎక్కడుంది?" అంటూ ప్రశ్నించారు. తమిళనాడు గతంలో నిజమైన అభివృద్ధిని చూసిందంటే అది కామరాజ్, అన్నాదురై, ఎంజీఆర్ వంటి మహానేతల కాలంలోనేనని గుర్తుచేశారు.

**చరిత్రాత్మక ఎన్నికలుగా నిలుస్తాయంటూ**

ఆ రోజుల్లో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగేదని, ఇప్పుడు మాత్రం ప్రచారం, రాజకీయ లాభాలే ముఖ్యమైపోయాయని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని ఉల్టా మోడల్ గవర్నమెంట్, స్టాండ్‌అప్ కామెడీ ప్రభుత్వం అంటూ ఎద్దేవా చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు సాధారణ ఎన్నికలు కావని, చరిత్రాత్మక ఎన్నికలుగా నిలుస్తాయని విజయ్ పేర్కొన్నారు. "ఈసారి అందరూ కలిసి నన్నే లక్ష్యంగా చేసుకున్నారు. అయినా ప్రజలే నా బలం" అన్నారు. అసలు పోరు తన పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే) డీఎంకే మధ్యేనని స్పష్టం చేశారు.



**ప్రజల హక్కును ఎవరూ లాక్కోలేరు**

తమిళనాడు అంటే విజయ్– విజయ్ అంటే తమిళనాడు అంటూ భావోద్వేగ వ్యాఖ్యలు చేసిన ఆయన, ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని తీసుకురావడమే తన లక్ష్యమని చెప్పారు. స్టాలిన్

**లంచం, అవినీతే సీఎం అసలైన స్నేహితులు**

ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ కాగితాలకే పరిమితమయ్యాయని, పేదల సమస్యలు అలాగే ఉన్నాయని ఆరోపించారు. టీవీకే అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు వెళ్లి ప్రజలను స్వయంగా కలుస్తానని హామీ ఇచ్చారు. ప్రతి పౌరుడి సమస్యను వినిపించి పరిష్కారం చూపుతానన్నారు. ప్రజల ఓటు హక్కు పవిత్రమని, ఎవరూ దాన్ని లాక్కోలేరని స్పష్టం చేశారు. తమ పార్టీ ఎన్నికల గుర్తు విజల్?కు ఓటు వేయాలని కార్యకర్తలు, అభిమానులను కోరారు. "మా ఓటు, మా హక్కు" అంటూ నినాదాలు చేశారు.

**రాజకీయాల్లో ఆసక్తి**

ఇదిలా ఉండగా, రాష్ట్ర రాజకీయాల్లో ప్రధానంగా అధికార డీఎంకే కూటమి, ప్రతిపక్ష అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం (ఏఐఏడీఎంకే) ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి మధ్య పోటీ నెలకొంది. ఎన్డీఏలో భారతీయ జనతా పార్టీ కీలక పాత్ర పోషిస్తోంది. ఇక డీఎంకే కూటమిలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సహా పలు పార్టీలు భాగస్వాములుగా ఉన్నాయి. ఈ రాజకీయ సమీకరణాల మధ్య విజయ్ పార్టీ టీవీకే కొత్త శక్తిగా రంగప్రవేశం చేయడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

సినీ కెరీర్‌కు గుడ్‌బై చెప్పి పూర్తిస్థాయిలో రాజకీయాలపై దృష్టి పెట్టిన విజయ్, యువత మరియు అభిమానుల మద్దతుతో ముందుకు సాగుతున్నారు. ఆయన సభలకు భారీగా జనసందోహం తరలివస్తుండటం రాజకీయ వర్గాల్లో ఇపప్డు చర్చనీయాంశమవుతోంది. అధికార పార్టీపై నేరుగా దాడి చేస్తూ, ప్రజలతో భావోద్వేగ అనుబంధం పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తానికి, విజయ్ వ్యాఖ్యలతో తమిళనాడు రాజకీయాల్లో వేడి మరింత పెరిగింది. డీఎంకే ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు చేస్తూ, ప్రత్యామ్నాయ నాయకత్వంగా తనను ప్రజలకు పరిచయం చేసుకుంటున్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ వ్యాఖ్యలు ఎంత మేర ప్రభావం చూపుతాయో, టీవీకే ఎంత వరకు ప్రభావం చూపగలదో ఎన్నికల ఫలితాలే తేల్చనున్నాయి.

## నిరసనలు అడ్డుకుంటే విధులు బహిష్కరిస్తాం: ఆర్టీసీ జేఏసీ

**టి మీడియా, ఫిబ్రవరి 23, హైదరాబాద్ :**




తమ హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం చలో సెక్రటేరియట్‌కు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వానికి, పోలీస్ యంత్రాంగానికి ఆర్టీసీ కార్మికులు విజ్ఞప్తి చేశారు. ఆయా డిపోల నుంచి హైదరాబాద్ చేరుకునేందుకు సిద్ధమవుతుండటంతో పోలీసులు అడ్డుకోవద్దని కోరారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలంగాణ ఆర్టీసీ కార్మికుల గురించి ఇచ్చిన హామీలనే అమలు చేయాలని ఫిబ్రవరి 24వ తేదీ చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించుకున్నామని టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న తెలిపారు. ఆర్టీసీ సంస్థ రక్షణ కోసం జరుగుతున్న పోరాటం, ఇది మా ఆత్మగౌరవ పోరాటం, ఇది మా ఆకలి పోరాటం, ఇది మా బతుకు పోరాటం, ఇది మా హక్కులకై పోరాటం, మా శ్రమ దోపిడీపై పోరాటం, మా శ్రమకు తగ్గ ఫలితానికై పోరాటం, మా కార్మిక సంఘాల కోసం పోరాటం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ పోరాటం శాంతియుతంగా, గాంధేయ మార్గంలో నిర్వహించబోతున్నామని చెప్పారు.ఫిబ్రవరి 24న రాష్ట్ర నలుమూలల నుంచి వస్తున్న ఆర్టీసీ ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బంది కలిగించవద్దని ఈదురు వెంకన్న కోరారు. ఆర్టీసీ ఉద్యోగులు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్‌కు రాకుండా పోలీసులు అడ్డుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికుల గోసలు, గోడులు, ఆక్రందనలు చూసి ఈ ప్రభుత్వం దిగిరావాలనే కార్మికవర్గమంతా తరలివస్తున్నారని తెలిపారు. దీన్ని భగ్నం చేసే ప్రయత్నం అటు ప్రభుత్వం, ఇటు పోలీసులు చేయకూడదని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడి బస్సులు అక్కడే వదిలేసి, విధుల బహిష్కరణకు పిలుపునివ్వాల్సి వస్తుందని హెచ్చరించారు.

# మేఘావృతమైన ఆకాశం

• పలుచోట్ల చిరుజల్లులు

**టి మీడియా, ఫిబ్రవరి 23, హైదరాబాద్ :**



ఉపరితల ద్రోణి ప్రభావంతో హైదరాబాద్? నగరంలో పలు చోట్ల చిరుజల్లులు కురుస్తున్నాయి. మధ్యాహ్నం నుంచి వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఆకాశం మేఘావృతమై ఉష్ణోగ్రతలు తగ్గిపోయాయి. ఖైరతాబాద్?తో పాటు పలుచోట్ల వర్షం కురుస్తోంది. రాబోయే మూడు రోజుల పాటు తెలంగాణలో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది.

**0.9 కిలో మీటర్ల ఎత్తులో మరో ద్రోణి**

బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి దక్షిణ అంతర్గత కర్ణాటక ప్రాంతం నుంచి మరాత్వాడ వరకు ద్రోణి ఒకటి సగటు సముద్ర మట్టం నుంచి 0.9 కిలో మీటర్ల ఎత్తులో ఏర్పడినట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. వెస్ట్ బెంగాల్ ప్రాంతం నుండి తూర్పు కోస్తా ఆంధ్ర తీరం వరకు ఒడిశా మీదుగా సగటు సముద్ర మట్టం నుంచి 0.9 కిలో మీటర్ల ఎత్తులో మరొక ద్రోణి ఈరోజు ఏర్పడినట్లు ఒక ప్రకటనలో పేర్కొంది.

**ఉరుములు, మెరుపులతో వర్షం**

నైరుతి బంగాళాఖాతం ప్రాంతంలోని తీవ్ర అల్పపీడన ప్రాంతం నుంచి మధ్య తమిళనాడు అంతర్గత కర్ణాటక మీదుగా మహారాష్ట్ర వరకు కొనసాగిన ద్రోణి ఈ రోజు బలహీన పడినట్లు తెలిపింది. ఇవాళ ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు ప్రకటించింది.

# జాతర గొడవలో చిన్నారి మృతి

• పట్టించుకోని పోలీసులు!

**టి మీడియా, ఫిబ్రవరి 23 ,నాగర్‌కర్నూల్:**



జిల్లా కుమ్మెర మల్లికార్జున స్వామి జాతరలో జరిగిన గొడవలో రెండు నెలల చిన్నారి మృతి చెందిన ఘటన తీవ్ర దుమారం రేపింది. ఘటన జరిగి నాలుగు రోజులు గడిచినా నిందితులపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వివిధ పార్టీలు, బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. పోలీసులు అగ్రకులం వారికి కొమ్ముకాస్తూ కేసును పక్కదారి పట్టిస్తున్నారని పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు.

**ఇరువర్గాల మధ్య ఘర్షణలో చిన్నారి మృతి**

నాగర్?కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్నస్వామి జాతర సందర్భంగా ఈ నెల 18న గణేశ్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి దైవదర్శనానికి వెళ్లారు. అక్కడున్న కొంతమంది అగ్రకుల వ్యక్తులు గణేశ్?ను ఆలయంలోకి రానివ్వకుండా అడ్డుకోవడమే కాకుండా కులం పేరుతో దూషించినట్లు బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో రెండు నెలల చిన్నారి కిందపడి మృతి చెందింది. తోపులాటలోనే చిన్నారి అసువులు బాసినట్లు తల్లి మౌనిక స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయితే నాలుగు రోజులు గడుస్తున్నా పోలీసులు ఎవరిపైనా చర్యలు తీసుకోలేదని కుల సంఘాలతో కలిసి బాధిత కుటుంబ సభ్యులు ధర్నా చేపట్టారు. అగ్రకుల నాయకులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేయడంపై వివాదం మరింత రాజుకుంది.

**నాయకులు రహదారిపై బైఠాయించి ధర్నా**

జాతరలో చిన్నారిని చిదిమేసిన అమానుష ఘటనపై వివిధ పార్టీల నేతలు, బీసీ సంఘాలు భగ్గుమన్నాయి. బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, కుల సంఘాల ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌ను ముట్టడించారు. పోలీసులు సైతం బాధితుల పక్షాన కాకుండా అగ్రకుల నాయకులకు అండగా నిలుస్తున్నారని మండిపడ్డారు. ఘటన జరిగి నాలుగు రోజులు గడుస్తున్నా నిందితులపై చర్యలకు పోలీసులు వెనకాడటాన్ని తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన అగ్రకుల నాయకుల ఫిర్యాదు ఆధారంగా బీసీ కుటుంబంపై కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు. అనంతరం డీఎస్పీ ఛాంబర్లో కేసు వివరాలను పరిశీలించిన తీన్మార్ మల్లన్న, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి బీసీల పట్ల పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. పోలీసుల నుంచి ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టమైన హామీ రాకపోవడంతో అక్కడి నుంచి నేరుగా కుమ్మెర గ్రామానికి చేరుకొని మృతి చెందిన శిశువు సమాధి వద్ద నివాళులర్పించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. .

**నిందితులను శిక్షించాలంటూ డిమాండ్**

చిన్నారి మృతికి కారకులైన వారిని అరెస్టు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయకపోతే డీజీపీ కార్యాలయం ముట్టడిస్తామని బీజేపీ ఓబీసీ మోర్చా హెచ్చరించింది. దోషులను కఠినంగా శిక్షించడంతో పాటు బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. కులవివక్షతో నిరుపేద రజక కుటుంబంపై జరిగిన దాడిని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తీవ్రంగా ఖండించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కవిత నిందితులపై నామమాత్రపు కేసులు పెట్టి పోలీసులు అగ్రకుల నాయకులకు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. అయితే కుమ్మెర ఘటనలో చిన్నారి మృతిని అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత బాధితులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రస్తుతం నలుగురిని అదుపులో తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ స్పష్టం చేశారు.

# ర్యాపిడో బైక్ ను ఢీకొన్న వాటర్ ట్యాంకర్

• వాళ్లిద్దరూ మృతి

**టి మీడియా, ఫిబ్రవరి 23 ,బంజారా హిల్స్ :**




ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వాటర్ ట్యాంకర్ ర్యాపిడో బైకును ఢీకొన్న ఘటనలో హోమ్ గార్డు సహా ఓ యువతి మృతి చెందారు. సోమవారం ( ఫిబ్రవరి 23 ) జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 1లో జరిగిన ఈ ప్రమాదంలో పార్ట్ టైం ర్యాపిడో డ్రైవర్ గా పని చేస్తున్న ఓ హోంగార్డ్, ర్యాపిడో బైక్ బుక్ చేసుకున్న యువతి మృతి చెందారు. సంతోష్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో హోమ్ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న 40 ఏళ్ళ మహమ్మద్ హుస్సేన్ ఆర్థిక ఇబ్బందుల కారణంగా డ్యూటీ ముగిసిన అనంతరం పార్ట్‌టైమ్ రాపిడో డ్రైవర్‌గా పని చేస్తున్నట్లు తెలుస్తోంది . సోమవారం 20ఏళ్ళ అక్షిత ర్యాపిడో బైక్ బుక్ చేసుకోవడంతో ఆమెను తన బైక్ పై బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 1 వైపు తీసుకెళ్తుండగా వేగంగా వచ్చిన ట్యాంకర్ ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో వెంటనే నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అయితే అక్కడికి చేరుకునే సరికి వారు మృతి చెందినట్లు నిర్ధారించారు డాక్టర్లు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేపట్టారు పోలీసులు. ట్యాంకర్ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమా అన్న కోణంలో విచారణ జరుపుతున్నారు పోలీసులు.

# బీసీ సంఘాల ఆధ్వర్యంలో సంత్ గాడ్గే బాబా జయంతి

**టీ మీడియా, ఫిబ్రవరి 23, వనపర్తి బ్యూరో :**



హైదరాబాదు లోని మీడియా సెంటర్లో సోమవారం సంత్ గాడ్గే బాబా జయంతిని ఘనంగా నిర్వహించుకున్న బీసీ సంఘాలు. పాల్గొన్న అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు డా" సతీష్ యాదవ్. ఈ సందర్భంగా. డా" సతీష్ యాదవ్ మాట్లాడుతూ సంత్ గాడ్గే బాబా జయంతి నిర్వహించిన సంగెం సూర్యరావు కి అభినందనలు తెలుపుతూ బీసీ సంఘంలోని రజక కులంలో పుట్టిన సంతు గాడ్గే బాబా సమాజానికి ఎంతో సామాజిక సేవ చేశారని, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని, డా" సతీష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిజిపి డాక్టర్ పూర్ణచంద్రరావు, బీసీ సమాజ్ అధ్యక్షులు సంగేమ్ సూర్యారావు, తెలంగాణ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ గుండెచప్పుడు కనకయ్య, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు డా" సతీష్ యాదవ్, మాదిగ మహాశక్తి నాయకులు ముంజగల విజయకుమార్, ఎస్సీ ఉప కులాల అధ్యక్షులు బైరి వెంకటేష్, బీసీ సమాజ్ జర్నలిస్టుల రాష్ట్ర నాయకులు చంద్రకాంత్, బీసీ నాయకులు చంద్రశేఖర్ ముదిరాజ్, గౌనికాడి రమేష్ తదితరులు పాల్గొని సంత్ గాడికే బాబా మహనీయునికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## మున్సిపల్ చైర్మన్ మార్నింగ్ వాక్

**టీ మీడియా, ఫిబ్రవరి 23,పెబ్బేరు;**



సోమవారం పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ రెండో రోజూ నిర్వహించిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి పట్టణ ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోంది. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి చైర్మన్ 9వ వార్డుల్లో పర్యటించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం తెలిపారు. ప్రజలు కార్యాలయాలకు వెళ్లే పనిలేకుండా ఉదయాన్నే తమ వీధిలోకి వస్తున్న చైర్మన్ కి ప్రజలు తమ సమస్యలను నేరుగా విన్నవించుకుంటున్నారు 9వ వార్డులో నడక సాగిస్తూనే డ్రైనేజీ వ్యవస్థ చెత్త సేకరణ వీధి దీపాల పరిస్థితిని చైర్మన్ స్వయంగా పరిశీలించారు. సమస్యలు ఉన్నచోట మున్సిపల్ సిబ్బందికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు చైర్మన్ మాతో కలిసి నడవడం మా సమస్యలను ఓపిగ్గా వినడం చాలా సంతోషంగా ఉంది ఇలాంటి చొరవ వల్ల పట్టణం త్వరగా అభివృద్ధి చెందుతుందని వార్డు ప్రజలు కోరుకుంటున్నారు. మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈ మార్నింగ్ వాక్ ద్వారా ప్రజలకు చేరువవ్వడమే కాకుండా పట్టణాన్ని స్వచ్ఛంగా ఉంచడానికి కృషి చేస్తూ వార్డు ప్రజల నుంచి వచ్చే ఈ అపూర్వ స్పందన నాకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఈ మార్నింగ్ వాక్ లో వార్డు ప్రజలు సుధాకర్ గౌడ్ బాలరాజు మహేష్ గుర్రంగడ్డ వెంకటేష్ రజక నరసింహ కురుమూర్తి బాలీశ్వర్ నారాయణ గౌడ్ సర్వయ్య గౌడ్ కొప్పుల సత్యం కొప్పుల బాలస్వామి కాశి తదితరులు పాల్గొన్నారు.

## 7వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్మన్

**టీ మీడియా ,ఫిబ్రవరి 23, పెబ్బేరు :**



సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో నిర్వహించిన పర్యటనలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ 7వ వార్డ్ కౌన్సిలర్ శివ సాయి ప్రజలను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల సమస్యలను పరిశీలించి వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి పనులు కొనసాగిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

• బ్రిడ్జిపై నుంచి కింద పడ్డ ఆర్టీసీ బస్సు

**టి మీడియా, ఫిబ్రవరి 23, ఆదిలాబాద్ :**



ఆదిలాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఉట్నూరు మండలం శ్యామ్‌పూర్‌లో సోమవారం ఉదయం బ్రిడ్జి పై నుంచి ఆర్టీసీ బస్సు కింద పడింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రయాణికులు గాయపడ్డారు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి వచ్చిన పోలీసులు, అత్యవసర సేవల సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన బస్సును ఆసిఫాబాద్ డిపోనకు చెందినదిగా గుర్తించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ఆగిన నీళ్ల దుర్వాసన

• స్పందించిన కౌన్సిలర్

**టీ మీడియా, ఫిబ్రవరి 23,పెబ్బేరు :**



సోమవారం పెబ్బేరు మున్సిపాలిటీలోని 5వ వార్డులోని మొరి చుట్టూ ముండ్లచెట్లు పెరిగిపోయి నీళ్లు వెళ్లకుండా నిలిచిపోవడంతో దుర్వాసన భరించలేక కాలనీ వాసులు 5వ వార్డ్ కౌన్సిలర్ అయిన భాగ్యలక్ష్మి శివకుమార్ కు తెలియజేయడంతో కౌన్సిలర్ స్పందించి సొంత నిధులతో ముళ్లకంచను జే సి బి సహాయంతో తొలగించి మురికి నీళ్లు సాఫీ గా పారేటట్లు చేయడం జరిగింది. ఇంత తొందరగా స్పందించిన కౌన్సిలర్ కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియచేశారు ఇట్టి కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ ౦ రాములు,అల్వాల రాజ గౌడు ,పెద్దిగారి రాములుగంధం, అంజి, పరశురాములు ,కంచే తిరుపతయ్య ,జి రవికుమార్ పాల్గొన్నారు.

# 30 సెకన్లలో 27 కత్తిపోట్లు

• సినీ ఫక్కీలో దాడి

**టి మీడియా, ఫిబ్రవరి 23 భోపాల్:**




మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్?లో దారుణం జరిగింది. స్నూకర్ క్లబ్?లో మైనర్ల మధ్య జరిగిన వివాదం కలకలం రేపింది. పదో తరగతి చదువుతున్న విద్యార్థిపై తోటి విద్యార్థులు కత్తితో దాడి చేశారు. కేవలం 30 సెకన్లలోనే 27 సార్లు కత్తితో పొడిచాడు. సినీ ఫక్కీలో జరిగిన ఈ దాడి ఆలస్యంగా వెలుగులో వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, ఈ ఘటన ఫిబ్రవరి 15న జరిగింది. అందుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ దృశ్యాలు ఆ తర్వాత వెలుగులో వచ్చాయి. ఈ ఘటనలో గాయపడిన 16 ఏళ్ల విద్యార్థి, గౌతమ్ నగర్? పోలీస్ స్టేషన్ ప్రాంతంలో నివసిస్తున్నాడు. అతడు రోజూ టీలా జమాల్?పురా గణేష్ చౌక్‌లోని స్నూకర్ క్లబ్ వెళ్తుంటాడు. నిందుతులు, బాధితుడు ఒకే కోచింగ్ ఇన్?స్టిట్యూట్?లో చదువుకుంటున్నారు. అయితే ఫిబ్రవరి 15న క్లబ్ వద్ద ఇద్దరు మైనర్ విద్యార్థులు ముందుగానే వేచి ఉన్నారు. 10వ తరగతి విద్యార్థి అక్కడికి చేరుకున్న వెంటనే అతనిపై దాడి ప్రారంభించారు. సినిమా స్టైల్?లో క్లబ్?లోకి ప్రవేశించి కత్తితో తీవ్రంగా గాయపరిచారు. 30 సెకన్లలో 27 సార్లు కత్తితో పొడిచారు. వెంటనే అక్కడి నుంచి పరారయ్యారు. ఈ దాడిలో విద్యార్థి చేతికి 10కు పైగా లోతైన గాయలు అయ్యాయి. రెండు వేళ్లు తెగిపోయాయి. అంతేకాకుండా భుజం, వీపుపై కూడా తీవ్రంగా గాయాలు అయ్యాయి. అక్కడ ఉన్నావారు గాయపడిన విద్యార్థిని వెంటనే ఆస్పత్రిలో చేర్చారు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

**పాత గొడవే కారణం**

ఈ దాడికి కారణం పాత గొడవే అని పోలీసులు తెలిపార. క్లబ్?లో కొద్ది రోజులు వీరి మధ్య గొడవ జరిగింది. ఆ సమయంలో బాధితుడు, ఇద్దరు నిందితులను చెంపదెబ్బ కొట్టాడు. దీంతో కక్ష పెంచుకున్న విద్యార్థులు, బాధితుడిపై ఫిబ్రవరి 15న దాడి చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు మోదు చేశారు. దాడి కేసుగా ఎఫ్?ఐఆర్? నమోదు చేసినట్లు టీలా జమాల్?పురా ఎస్?పీ అశుతోశ్ ఉపాధ్యాయ్ తెలిపారు. ఇద్దరు మైనర్లకు నోటీసులు జారీ చేసి విడిచిపెట్టినట్లు చెప్పారు. వైద్య నివేదికల ఆధారంగా మరిన్ని అభియోగాలు నమోదు చేసినట్లు వెల్లడించారు. అయితే ఘటనకు సంబంధించిన వీడియోను సదరు విద్యార్థులే సోషల్ మీడియాలో పోస్ట్ చేసినట్లు తెలిపారు. వాటి ఆధారంగానే కేసు నమోదు చేసిటన్లు చెప్పారు.

## పాస్టర్ పాపపు పని

• వెలుగులోకి ఉప్పల్ లివింగ్ వే బాగోతం

**టి మీడియా, ఫిబ్రవరి 23 ,హైదరాబాద్:**





పాస్టర్ జోసెఫ్ సందీప్ వడేగర్?పై ఉప్పల్ పోలీస్ స్టేషన్?లో కేసు నమోదు అయింది. ఉప్పల్?లోని లివింగ్ వే చర్చిలో ఫాస్టర్?గా ఉంటూ అక్కడ పరిచయమైన ఓ ప్రభుత్వ ఉద్యోగురాలిని ప్లాన్ ప్రకారం ప్రేమ, పెళ్లి పేరుతో దగ్గరై లక్షలు రూపాయలు బాధితురాల నుంచి తీసుకొని సదరు పాస్టర్ మోసం చేశాడు. మరిన్ని కనుగొనండిపెళ్లి పేరు ఎత్తగానే ఎందుకు మొహం చాటేస్తున్నాడని బాధితురాలు ఆరా తీయగా, మరో వివాహితతో సన్నిహిత సంబంధం ఉన్నట్లు వెలుగు చూసింది. ఇదేంటిని ప్రశ్నిస్తే నిన్ను చంపేస్తానని, ఎక్కడ ఉన్నా నీ అంతు చూస్తానని బెదిరింపులకు దిగాడు. వివాహేతర సంబంధం ఉన్న మహిళతో మూడు నెలలకు ఒకసారి దుబాయ్, గోవా, కాశ్మీర్?లో ఎంజాయ్ చేస్తున్నాడని, ఎప్పుడు ఫోన్ చేసినా ఆ మహిళ ఇంట్లోనే ఉండడంతో బాధితురాలు నిలదీసింది. నువ్వు నా జీవితంలో ఉండాలంటే నా ఫ్రెండ్ భార్య కూడా నాతో ఉంటుందని చెప్పడంతో బాధితురాలు అవాక్కయింది. చర్చ్ ఫాస్టర్ జోసెఫ్ సందీప్ వడేగర్?తో ప్రాణహాని ఉందని బాధితురాలు ఆధారాలతో సహా పోలీసులకు ఫిర్యాదు చేసింది. నిందితుడు సందీప్ వెనుక సికింద్రాబాద్ చెందిన మరో పాస్టర్ ఉండి ఇదంతా నడిపిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. కేసు వెనక్కి తీసుకోవాలని బెదిరింపులకి దిగుతున్నట్లు ప్రభుత్వ ఉద్యోగిని ఆవేదన వ్యక్తం చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అధిక ఎరువుల వాడకంతో అనర్థం

• రైతులకు అవగాహన సదస్సు

**టి మీడియా,ఫిబ్రవరి 23,ఎండపల్లి:**



వ్యవసాయంలో విచక్షణారహితంగా రసాయన ఎరువులు వాడటం వల్ల సాగు భూములు దెబ్బతినడమే కాకుండా రైతులకు పెట్టుబడి భారం పెరుగుతుందని వ్యవసాయ అధికారులు హెచ్చరించారు. సోమవారం మండలంలోని గుళ్ళకోట రైతు వేదికలో అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ (ఎ టి ఎం ఎ) ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండపల్లి వ్యవసాయ అధికారి కామల్ల మహేష్,వెల్గటూర్ వ్యవసాయ అధికారి సాయి కిరణ్ మాట్లాడుతూ రైతులు గమనించాల్సిన కీలక అంశాలనువివరించారు. సాధారణ యూరియా కంటే నానో యూరియా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఇది పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా, మొక్కలకు నేరుగా పోషకాలను అందిస్తుందని తెలిపారు. రసాయనాల్లేని ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని, తద్వారా నాణ్యమైన దిగుబడిని పొందవచ్చని సూచించారు. అధిక మోతాదులో ఎరువులు వాడటం వల్ల భూసారం క్షీణించి,చీడపీడల ఉధృతి పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎ ఈ ఓ గుళ్ళకోట పరిసర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## గోవర్ధనగిరిధారిగా యాదగిరిగుట్ట

• శ్రీలక్ష్మీ నరసింహస్వామి


**టి మీడియా, ఫిబ్రవరి 23, యాదగిరిగుట్ట :**



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం యాదగిరీశుడిని 'గోవర్ధనగిరిధారి' అలంకరణలో భక్తులు సేవించారు. భక్తజన రక్షణే ధ్యేయంగా అవతారాలు దాల్చిన స్వామివారు ప్రకృతి బీభత్సం నుంచి కాపాడే భక్తజన బాంధవుడిగా శ్రీకృష్ణుడి లీలలను ప్రతిబింభించే అలంకరణలో దివ్య మనోహరంగా భక్తజనులకు దర్శనమిచ్చారు. తన చిటికెన వేలుతో గోవర్ధన పర్వతాన్ని ఎత్తిపట్టి గోపాలులను రక్షించిన మహిమలను అర్చకులు అలంకార విశిష్టతను భక్తులకు వివరించారు. భక్తుల గోవిందనామ స్మరణల మధ్య వైభవంగా ఊరేగించారు. ఉత్సవాలను ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు, అర్చక బృందం, వేదపడింతులు, రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారు సింహ వాహనం పై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నర్సింహమూర్తి, ఈవో భవాని శంకర్, డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈవోలు, పర్యవేక్షకులు, ఉద్యోగ, సిబ్బంది, భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన సర్పంచ్

**టి మీడియా,ఫిబ్రవరి 23, ఎండపల్లి:**



గ్రామ పంచాయితి కార్యాలయం-ఎండపల్లి
మం॥ ఎండపల్లి, జి॥ జగిత్యాల - 505 526.
శ్రీమతి మారం సునీత (సర్పంచ్) సెల్ : 94406 16666.

శ్రీయుత గౌరవనీయులైన కలెక్టర్ జగిత్యాల గారికి సమస్కరించి వ్రాయునది ఏమనగా,

ఆర్యా!
విషయము: ఎండపల్లి మండల కేంద్రానికి మంజూరు అయిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల కేంద్రంలోనే నిర్మాణం చేపట్టే విధంగా చర్యల గురించి.

కృతజ్ఞతలతో....

మారం సునిత
సర్పంచ్ ఎండపల్లి
సెల్: 94406 16666.

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఎండపల్లి సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు కీలక అంశాలను కలెక్టర్ దృష్టికితీసుకెళ్లారు. ఎండపల్లి మండల కేంద్రానికి మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎండపల్లిలోనే నిర్మించాలని కోరారు. తద్వారా స్థానిక ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువవుతాయనివివరించారు. మండల కేంద్రం గుండా వెళ్లే ఎక్స్‌ప్రెస్ బస్సులు ఎండపల్లి బస్టాప్ వద్ద ఆగేలా చర్యలు తీసుకోవాలని,బస్సు టికెట్లపై గ్రామం పేరు ఎండపల్లి అని ముద్రించాలనివిన్నవించారు. భవిష్యత్తులో నిర్మించబోయే ప్రభుత్వ కార్యాలయాల కోసం మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను సర్వే చేయించి,హద్దులు నిర్ణయించాలని కోరారు. తధ్వారా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా ఉంటాయని తెలిపారు. సర్పంచ్ విన్నపంపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్,సంబంధితఅధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**టీ మీడియా, ఫిబ్రవరి 23,వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులను టార్గెట్ చేస్తూ బ్లాక్ మెయిల్ ఒ డబ్బులు వసూలు చేస్తున్న పవన్ కుమార్ పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అని చలామణి అవుతున్న ఇతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి వనపర్తి జిల్లా ఎన్ఎస్యుఐ నాయకులు
బీ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. పవన్ కుమార్ పాపయ్య పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు అని చెబుతూ గత 15 సంవత్సరాల క్రితం డి. ఫార్మసీ చేయుటకు వనపర్తికి నల్గొండ జిల్లా నుండి ఇక్కడికి వచ్చి ఇక్కడి నుండి పాలమూరు విశ్వవిద్యాలయంలో బీ. ఫార్మసీ చేయుటకు వెళ్లి తన ఆర్గనైజేషన్లో ఎవరు కార్యకర్తలు లేకున్నా విద్యార్థి నాయకుడిగా చెలమణి అవుతూ వనపర్తి జిల్లాలో ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యాలను చిన్న చిన్న తప్పులు చూయించి డబ్బులు డిమాండ్ చేయడం, కోచింగ్ సెంటర్ దగ్గరికి వెళ్లి నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని డబ్బులు వసూలు చేయడం,విద్యార్థి సంఘాల మీటింగ్ ఉన్నాయని ప్రైవేట్ స్కూల్స్ కాలేజెస్ హాస్టల్స్ దగ్గరకు వెళ్లి వేల రూపాయలు డిమాండ్ చేయడం,గవర్నమెంట్ హాస్టల్స్ దగ్గరకు వెళ్లడం చిన్న చిన్న తప్పులను వీడియో తీయడం వీడియోలో చూపిస్తానని డబ్బులు డిమాండ్ చేయడం, మహిళ ఉద్యోగుల దగ్గర వేల రూపాయల డిమాండ్ చేయడం వేధించడం, గవర్నమెంట్ ప్రైవేట్ ఎంప్లాయిస్ సర్వీస్ విషయాలలో దూరడం చిన్న చిన్న పొరపాట్లను పెద్దగా చేయడం మీడియాలో వేయించడం దాని కొరకు డబ్బులు డిమాండ్ చేయడం గతంలో కేజీబీయు లో ఉద్యోగాలు పెట్టిస్తానని వేల రూపాయలు చాలామంది దగ్గర వసూలు చేయడం జరిగింది. రియల్ ఎస్టేట్ చేస్తూ తన సంఘం పిడిఎస్యు పేరు చెప్పి ఆస్తులు జప్తు చేయడం,ఒక విద్యార్థిగా చదువుకోవడం కోసం దూర ప్రాంతం నుండి ఇక్కడికి వచ్చి పై విధముగా వేరే పనులు ఏమి చేయకుండా బ్లాక్ మెయిల్ ద్వారా విపరీతంగా డబ్బులు సంపాదిస్తూ భూములు కొనడం కార్లలో తిరగడం మెడికల్ షాప్స్ నిర్వహించడం ప్రైవేట్ హాస్పిటల్స్, ప్రైవేట్ జూనియర్ కాలేజీలలో భాగస్వామిగా ఉండడం తనకంటూ పిడిఎస్యు పదిమంది కార్యకర్తలు లేకున్నా ఇలాంటి పనులు చేస్తూ సమాజంలో చాలామందిని ఇబ్బందికి గురి చేస్తున్నాడు ముఖ్యంగా వామపక్ష విద్యార్థి సంఘాలకు తమ కార్యక్రమాలు చేయుటకే డబ్బులు కష్టంగా ఉంటాయి కానీ ఇతను అలాంటి పిడిఎస్యు పేరుతో చలామణి అవుతూ బ్లాక్మెయిల్ ద్వారా డబ్బులు సంపాదించడం ధ్యేయంగా పెట్టుకున్నాడు కొన్ని జిల్లా కార్యాలయాలకు ప్రతి దినం ఒక ఉద్యోగి దగ్గరకు వెళ్లడం వారి సహకారంతో కూడా ఇలాంటి పనులు చేస్తున్నాడు కావున ఇతను చేసే పనుల వలన చాలామంది ఇబ్బందికి గురై తున్నారు ఈ పనులు వనపర్తి జిల్లాల్లో ఇతరులు నేర్చుకోకుండా ఇతని కదలికలపై ప్రత్యేక దృష్టి సారించి ఈ కార్యాలయాలకు అనుమతి లేకుండా వెళ్లకుండా ఉత్తర్వులు ఇస్తూ ఇతని ఆస్తులపై దర్యాప్తు చేస్తూ చట్టపరమైన చర్యలు తీసుకొని వనపర్తి జిల్లా నుండి పంపించగలరని కోరారు. పిడిఎస్యు పవన్ వారితో పాటు 8 మంది తిరుగుతు జిల్లాలో ఉన్న 14 మండలాలను టార్గెట్ చేస్తూ ఉద్యోగులను ప్రవేట్ స్కూల్ యజమానులను భయభ్రాంతులకు గురి చేస్తున్న వీరిపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రభుత్వ ఉద్యోగులకు కాలేజీలో ప్రిన్సిపల్ లకు ప్రవేట్ పాఠశాలలకు న్యాయం చేయగలరని కోరారు. వనపర్తి జిల్లాల్లో ఉన్న అన్ని కులాల ఉద్యోగులను గాని ప్రవేట్ పాఠశాలలను గాని గురుకులాల స్కూళ్లలో గాని మిమ్మల్ని విద్యార్థి సంఘాలు అని ఎవరైనా భయపడితే మాకు సమాచారం ఇవ్వండి మేము జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తాము అని మాదిగ విద్యార్థి జేఏసి వనపర్తి జిల్లా జనంపల్లి కిరణ్ 7075378443, వనపర్తి జిల్లా ఎన్ఎస్యుఐ నాయకులు
బీ.శ్రీకాంత్ 7673961460 తెలిపారు.



# భూ భారతి దరఖాస్తులపై సారించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీ మీడియా, ఫిబ్రవరి 23, వనపర్తి బ్యూరో :**
రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న భూ భారతి దరఖాస్తులపై తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని, రాబోయే వారంలోగా పూర్తి స్థాయిలో దరఖాస్తుల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో భూ భారతి పెండింగ్ దరఖాస్తుల స్థితిగతులపై అన్ని మండలాల తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న భూ భారతి దరఖాస్తులపై తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని, రాబోయే వారంలోగా పూర్తి స్థాయిలో దరఖాస్తుల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని ఆదేశించారు. రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం జరుగకుండా చూడాలని సూచించారు. ముఖ్యంగా 60 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై తహసీల్దార్ లు ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని పేర్కొన్నారు. రాబోయే వారంలోగా "జీరో పెండెన్సీ" లక్ష్యంతో పనిచేయాలని, దరఖాస్తులను క్లియర్ చేయాలని సూచించారు. పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను జిల్లా కలెక్టర్ కార్యాలయం పర్యవేక్షిస్తుందని, ఫైళ్ల కదలికపై నిరంతరం మానిటరింగ్ ఉంటుందని తెలిపారు.కొన్ని మండలాల నుంచి ఆన్‌లైన్లో ఫైల్స్ తమ వద్దకి వస్తున్నాయని, కాని భౌతిక ఫైళ్లు కార్యాలయాలకు చేరడం లేదని, ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే కొత్త మండలాల్లో తహసీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఎస్ ఐ ఆర్ లో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియలో వెంకబడిన మండలాల్లో త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, ఏ ఓ బాను ప్రకాష్, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా సంత్ గాడ్గే బాబా జయంతి

**టీ మీడియా,ఫిబ్రవరి 23, వనపర్తి బ్యూరో :'**
వనపర్తి రజక సంఘం ఆధ్వర్యంలో రజక కులంలో పుట్టిన సంతు గాడ్గే బాబా జయంతిని ఘనంగా నిర్వహించారు. వారు సమాజానికి ఎంతో సామాజిక సేవ చేశారని, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని, ఆ మహనీయుని జయంతి రోజు ముందే నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెరలో అదే కులానికి చెందిన పసి బిడ్డను దురంకారులు చంపేసిన ఘటన కూడా జరిగిందని దాని సంపూర్ణంగా ఖండించాలని, కొందరు అగ్రవర్ణాలు ధన బలంతో, అధికార బలంతో విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారనీ వారి అహంకారాన్ని అరికట్టవలసిన అవసరం సమాజానికి ఉందని, బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి సంబంధించిన అందరూ ఏకమయ్యే రోజు త్వరలో వస్తుందని, దానికి పూర్తి బాధ్యత వారే వహించాలని వజ్రాల రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తేనీటి ఆంజనేయులు, దాసరాజుల చంద్రశేఖర్, సురేష్,డి శ్రీనివాసులు, కరాటే శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం

**టీ మీడియా ఫిబ్రవరి 23, టేక్మాల్ ప్రతినిధి:**
మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని కుసంగి గ్రామంలో రైతు వేదికలో నూనె గింజల సాగు పై రైతులకు కార్యక్రమం నిర్వహించారు కృషి వైజ్ఞానకేంద్రం కే వి కె శాస్త్రవేత్త శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయానికి దృష్టి సాగించి నూనె గింజల పంటలు పండించడం ద్వారా నాణ్యమైన ఆహారాన్ని పొందవచ్చని తెలిపారు ఒక్కసారి వాడిన నూనెను తిరిగి వాడటం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అందుకే కుసుమ నువ్వులు పొద్దు తిరుగుడు అటువంటి పంటలు పండించి స్వచ్ఛమైన ఉపయోగించుకోవాలని సూచించారు వ్యవసాయ శాఖ ఏ డి ఏ విజయ నిర్మల ఏవో రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు యంత్ర పరికరాలు యూరియా బుకింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు సర్పంచ్ సంగమేష్ గౌడ్ మాట్లాడుతూ నెల ఆరోగ్యం కాపాడేందుకు సేంద్రియ ఎరువులు తయారీలో ఎస్ పి ఓ కె వి కె నిరంతరం తోడ్పాటు అందిస్తాయన్నారు వర్మి కంపోస్ట్ అగ్ని అస్త్రం వంటి సేంద్రియ ఎరువులు రైతులకు వివరించారు వివరించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎఫ్ పీ ఓ వెంకట్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ముస్సిపల్ కౌన్సిలర్ మార్నింగ్ వాక్

**టీ మీడియా, ఫిబ్రవరి 23, వనపర్తి బ్యూరో :**
వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్ బండారు విజయలక్ష్మి రాధాకృష్ణ 31 వ వార్డులో ప్రతిరోజు మార్నింగ్ వాక్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోంది. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి 31 వార్డుల్లో పర్యటించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం తెలిపారు. ప్రజలు కార్యాలయాలకు వెళ్లే పనిలేకుండా ఉదయాన్నే తమ వీధిలోకి వస్తున్న కౌన్సిలర్ కి ప్రజలు తమ సమస్యలను నేరుగా విన్నవించు కుంటున్నారు. 31వ వార్డులో నడక సాగిస్తూనే డ్రైనేజీ వ్యవస్థ, చెత్త సేకరణ, వీధి దీపాల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. సమస్యలు ఉన్నచోట మున్సిపల్ సిబ్బందికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. కౌన్సిలర్ మాతో కలిసి నడవడం మా సమస్యలను ఓపిగ్గా వినడం చాలా సంతోషంగా ఉంది అని కాలనీ ప్రజలు తెలిపారు . ఇలాంటి చొరవ వల్ల పట్టణం త్వరగా అభివృద్ధి చెందుతుందని వార్డు ప్రజలు కోరుకుంటున్నారు. మున్సిపల్ కౌన్సిలర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ మార్నింగ్ వాక్ ద్వారా ప్రజలకు చేరువవ్వడమే కాకుండా పట్టణాన్ని స్వచ్ఛంగా ఉంచడానికి కృషి చేస్తూ వార్డు ప్రజల నుంచి వచ్చే ఈ అపూర్వ స్పందన నాకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. కొందరు కౌన్సిలర్లు డబ్బులు ఖర్చు పెట్టి గెలిచి కూడా ఇంతవరకు వార్డులో తిరగడం లేదు. వార్డు సమస్యలు పట్టించుకోని కౌన్సిలర్లు ఇప్పటికైనా వార్డులో పర్యటించి విజయలక్ష్మిని ఆదర్శంగా తీసుకొని వాటి సమస్యలపై ముందుకు పోవాలని తమ తమ వార్డు ప్రజలు కోరుతున్నారు.



# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**టీ మీడియా ,ఫిబ్రవరి 23 , టేక్మాల్ ప్రతినిధి:**
టేక్మాల్ మండల పరిధిలోని కాద్లూర్ గ్రామానికి చెందిన నాయికోటి కిషన్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. స్నేహితుడి మరణాన్ని ఆయన తోటి స్నేహితులను కలసివేసింది. పూర్తి వివరాలోకి వెళితే టేక్మాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988 లో పదవ చదువుకున్న విద్యార్థులలో ఒకరైన కిషన్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. సమాచారం తెలుసుకున్న ఆయన తోటి స్నేహితులు కమ్మరి సిద్దయ్య, యంఎ సలీం, భవాని లింగన్న జగదీశ్, కోటి రమేష్ లు కిషన్ కుటుంబానికి తమ వంతుగా ఆర్థిక సహాయంగా రూ. 30వేల రూపాయలను అందచేశారు.ఈ సందర్భంగా సలీం, సిద్దయ్య మాట్లాడుతూ.. కిషన్ మరణం తమనేంతో కలచివేసిందని అన్నారు. కిషన్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకుంటూన్నట్లు వారు తెలిపారు.



# సౌకర్యాలు కల్పించాలని కమిషనర్‌కు వినతిపత్రం

**టీ మీడియా, ఫిబ్రవరి 23, రామకృష్ణాపూర్:**
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పరిధి ఒకటో వార్డు లోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ ఇండ్లకు సంబంధించిన లబ్ధిదారులు మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందచేసి సుమారు 4 నెలలు గడుస్తున్నప్పటికీ, లబ్ధిదారు అ ఇండ్లలోకి వెళ్లాలంటే ముఖ్యంగా మంచినీరు,త్రాగునీరు సౌకర్యం లేదని,వాటికి సంబంధించి 4 కమర్షియల్ మీటర్లు ఏర్పాటు చేయాలని, అంతర్గత సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని,మంజూరైన ఇండ్లలో ఎవరు లేక పోవడంతో అల్లరి మూకలు అ ఇండ్లకు ఉన్న అద్దాలను పగల కొడుతున్నారని, మందు బాబులకు అడ్డాగా మారిందని,పిచ్చి మొక్కలు బాగా పెరిగాయని వాటన్నిటిని తొలగించి శుభ్రపచరలని కమిషనర్ కి వివరించారు.
వీలైనంత తొందరగా పైన ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు దండు సదానందం, బిసా శ్రీనివాస్, కారుకూరి శ్రీనివాస్,మారపల్లి నరేష్,పటేల్ నరసమ్మ, ఎల్లాబాయ్,దొంగరి మాధవి, గడ్డం ప్రభ, నల్ల సరిత తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఛైర్మన్ వైస్ ఛైర్మన్ లకు ఘన సన్మానం

**టీ మీడియా ఫిబ్రవరి 23పెబ్బేరు**
పెబ్బేరు మున్సిపల్ పరిధిలో గల ఏడవ వార్డులోనీ శ్రీ నిత్య నిర్మలచల రాజయోగ ఆశ్రమంలో ఆశ్రమ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం పెబ్బేరు మున్సిపల్ నూతన ఛైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ వైస్ ఛైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్లును పెబ్బేరు ఆశ్రమ కమిటీ అధ్యక్షులు మోతే రాముడు వారి సహోదరులు భక్త బృందం శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పెబ్బేరు పట్టణంలో 1992 నుండి పెబ్బేరు నిత్యనిర్మలచల రాజయోగ ఆశ్రమం నడపబడుతున్నది ఇట్టి కార్యక్రమానికి వేలాదిగా భక్తులు వస్తున్నారన్నారు కమిటీ ఆధ్వర్యంలో అన్నదానాలు భజనలు ఆధ్యాత్మిక సేవలు అభినందించదగ్గవని వారి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మోతే వారి కుటుంబ సభ్యులు ఆశ్రమ భక్త బృందం పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# తల్లిదండ్రుల పోషణ వారసుల బాధ్యత

- జిల్లా ఎస్పీ సునీత రెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 23, వనపర్తి బ్యూరో :**
వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ పిల్లలపై వారసుల బాధ్యతని, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదడ్రులను విస్మరించునట్లు పిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి హెచ్చరించారు. ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 16 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీశ్రీ సునిత రెడ్డికి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. వృద్ధుల గౌరవం కాపాడటం ప్రతి కుటుంబపు బాధ్యత తల్లిదండ్రులు పిల్లల కోసం కష్టపడిన రోజుల్ని గుర్తు చేసుకుంటూ, దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ గారు చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.సోమవారం ప్రజావాణిలో మొత్తం 16 ఫిర్యాదుల్లో 02 - భార్యభర్తల పిర్యాదులు07 - భూతగాదాల ఫిర్యాదులు07 - పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.




# రక్షణ కవచం లేని 'పారిశుద్ధ్య' సేవలు

**ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్నా పట్టించుకోని అధికారులు**

**టి మీడియా,ఫిబ్రవరి 23,ఎండపల్లి:**
గ్రామాలను శుభ్రంగా ఉంచుతూ,ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్నగ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలామారింది. చెత్తను సేకరించడం నుంచి డ్రైనేజీల క్లీనింగ్ వరకు ప్రతిరోజూ ప్రమాదకరమైన పనులను చేస్తున్న వీరికి కనీస భద్రత కరువైంది.
ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు గ్రామ పంచాయతీల ద్వారామాస్కులు, గ్లౌజులు, గమ్ భూట్లు, రేడియం జాకెట్లు, సబ్బులు, శానిటైజర్లు ఇవి కార్మికులకు అందజేయ్యాల్సి ఉండగా వీరిని పట్టించు కునే అధికారులు కరువైయ్యారు. నిత్యం దుమ్ము తో కూడుకున్న చెత్త, మురికి కాలువలు శుభ్రం చేస్తున్నా కార్మికులకు విషవాయువులు, బ్యాక్టీరియా సోకకుండా, మాస్కులు, గ్లావైజులు ఉపయోగపడుతాయి.
**గమ్ బూట్లు:** గాజుముక్కలు, ముళ్లనుంచి రక్షణఇచ్చేందుకు ఉపయోగపడుతాయి.
**రేడియంజాకెట్లు:** తెల్లవారుజామున చీకటిలో రోడ్లపై ఊడ్చే సమయంలో వాహనదారులక ుకనిపించేలా ఇవిరక్షణనిస్తాయి.
**సబ్బులు, శానిటైజర్లు:** పని ముగిసిన తర్వాత శుభ్రత కోసంవీటిని ఉపయోగిస్తారు. ఈలాంటి రక్షణ కవచాలను కార్మికులకు అందించాల్సి ఉండగా, క్షేత్రస్థాయిలో అవి ఎక్కడా కూడ అమలు కావడం లేదు.ఈ సందర్భంగా ఆయాగ్రామాలపారిశుద్ధకార్మికులుఆవేదనతో మాట్లాడుతూ. తమఆరోగ్యం పైతీవ్రప్రభావంపడుతుందని, ఎలాంటి రక్షణ పరికరాలు లేకుండా మురుగు నీటిలో దిగడం వల్ల తరచుగా చర్మ వ్యాధులు,శ్వాసకోశ సమస్యలకుగురవుతున్నామని "ప్రాణాలకు తెగించి పని చేస్తున్నాం,కానీ మా ఆరోగ్యం గురించి పట్టించుకునే వారు లేరు"అని పలువురు కార్మికులుఆవేదనవ్యక్తంచేస్తున్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులుస్పందించి ప్రతిపారిశుద్ధ కార్మికుడికి సేఫ్టీ కిట్ అందించాలని,అలాగే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని నిధుల కొరత సాకుతో కార్మికులప్రాణాలతో చెలగాటం ఆడటంతగదని ఆయాగ్రామాల పారిశుద్ధ కార్మికులుసంబంధిత అధికారులను కోరుతున్నారు.



# పుష్పలంకరణ మహోత్సవానికి నాయకులు

**టీ మీడియా, ఫిబ్రవరి 23, చిన్నంబావి:**
చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామంలోని తగరం మంజుల కృష్ణయ్య, ల పుత్రికా భాను శ్రీ, శారీ ఫంక్షన్ ను ఘనంగా నిర్వహించారు. ఈ ఫంక్షన్ కు పలువురు రాజకీయ పార్టీల నాయకులు భాను శ్రీ, సారీ ఫంక్షన్ కు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి బి జె పి పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు కేశిరెడ్డి చిన్నారెడ్డి, చిన్నంబావి మండల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్, బి జె పి పార్టీ మండల నాయకులు తగరం ఉగ్ర నరసింహ, టిఆర్ఎస్ నాయకులు తగరం కురుమయ్య, తగరం వకీల్ బాల కిష్టయ్య, తగరం నాగరాజు, తగరం హిట్లర్ నరసింహ, తగరం మద్దిలేటి, వడ్డెమాన్ నిరంజన్, కత్తి రాజు, వడ్డేమాన్ కమిషనర్ నరసింహ, సంధ్యపోగు కుర్మయ్య, బండారి మద్దిలేటి, తగరం గోపాల్, మరియు టీచర్ దేవరపోగు వెంకటరమణ, పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.





# కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, ఫిబ్రవరి 23,వనపర్తి బ్యూరో :**
వనపర్తి మున్సిపాలిటీ లోని 2 వ వార్డులో మున్సిపాలిటి వాటర్ సెక్షన్ ఉద్యోగి బాల్ రామ్ రమేష్ గుండె పోటుతో అకస్మాతంగా మరణించినారు. వారి కుటుంబ సభ్యులును ఎమ్మెల్యే మేగారెడ్డి పరామర్శించారు. భయపడు వద్దు అని చిన్నారులను ఓదార్చారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు బి కృష్ణ, రమేష్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వైస్ చైర్మన్ మధు గౌడ్,మాజీ కౌన్సిలర్ల బ్రహ్మము, రహీం, వాకిటి ఆదిత్య, వార్డు సభ్యులు శ్రీను, హరీష్,చిన్న, రాకి, రఘు మారం బాలు ఉన్నారు.



# అరెస్టుకు నిరసన

**టీ మీడియా, ఫిబ్రవరి 23 ,ఆత్మకూర్ :**
తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని,అక్రమ అరెస్ట్ కు నిరసనగా స్థానిక గాంది చౌరస్తా లో నల్ల రిబ్బన్ కట్టుకొని నిరసన వ్యక్తం చేసిన బీజేపీ నాయకులు.బాన్సువాడలో, బైంసా గాయపడిన బీజేపీ కార్యకర్తలను, అలాగే కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ని పరామర్శించడానికి వెళ్లడం తప్పా? అని ప్రశ్నించారు. నిజంగా ప్రజా ప్రభుత్వం ఉంటే నాగర్ కర్నూల్ మండలం లో మల్లన్న దర్శనం కోసం వెళ్లిన చాకలి చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకొని దాడి చేసిన నిర్వాహకులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలి కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ భాద్యత ను విస్మరించి ఆఘటనను దారి మల్లించడానికే దీజీూ రాష్ట్ర నాయకుల అక్రమ అరెస్టులకు పునుకుంది. చాకలి చంద్రకళ కుటుంబానికి న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ ఆత్మకూర్ శాఖ డిమాండ్ చేస్తుది.
ఈ కార్యక్రమం లో ఆత్మకూర్ మున్సిపల్ కౌన్సిలర్స్ జిందే జ్యోతి శ్రీనివాసులు, భరత్, మండల అధ్యక్షులు అశోక్ భూపాల్, పట్టణ అధ్యక్షులు మండ్ల సురేష్, జిల్లా నాయకులు ఆనంద్, ఆంజనేయులు ముద్దిరాజ్, సీనియర్ నాయకులు నరేందర్,మండల నాయకులు రాజు, బల్వీర్, బాలకృష్ణ, సమ్మద్, చందు, గుండాల శ్యామ్, బూత్ అధ్యక్షులు రవీంద్ర, శ్యామ్, అంజి, శివశంకర్, రవి, మహేష్, రఘు, శశి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేతివృత్తుల వారికి అవగాహన కార్యక్రమం

**టీ మీడియా, ఫిబ్రవరి 23 ,ఆత్మకూరు :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలో హస్తకళల డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో చేతి వృత్తిదారుల అవగాహన కార్యక్రమం ఊర్వసి హోటల్ బంకెట్ హాల్ నందు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కేంద్ర ప్రభుత్వ హస్తకళల శాఖ ఆధ్వర్యంలో చేతివృత్తు దారుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వాహక సభ్యులు విశ్వ ప్రకాష్ ఆచారి తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ అసిస్టెంట్ డైరెక్టర్ సువర్చల, ఇతర ముఖ్య అతిథులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు వృత్తిదారులు బంగారు, వెండి ,రాగితో ,ఆభరణాలు తయారు చేసే స్వర్ణకారులు, కార్వింగ్ పనులు చేసేవారు వెదురు, పరిముట్లు తయారు చేసే మేదరులు, మట్టి కుండలు, పూజలు తయారు చేసే కుమ్మరులు ,ఎంబ్రాయిడరీ వర్క్ చేసే మహిళలు ,పెయింటింగ్ మరియు డిజైనింగ్ వర్క్ చేసే మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా చేతివృత్తుల గుర్తింపు కార్డులు అందజేయడం గురించి తెలియజేయడం జరుగుతుందని, అదేవిధంగా కార్డుల ప్రయోజనాలపై అవగాహన ,కొత్త కార్డుల స్వీకరణ, అవసరమైన పత్రాలు అనగా ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, రెండు పాస్ ఫొటోస్ సైజ్ కుటుంబ సభ్యుల సెల్ ఫోన్ నెంబర్ తీసుకొని కుటుంబ సభ్యుల వివరాలు తీసుకొన్నారు చేతి వృత్తిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రతి ఒక్కరు ఆదాయాన్ని ఆర్జించే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి, వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు, ఆత్మకూరు మేదరి సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు యువజన సంఘం అధ్యక్షులు రాజశేఖర్ , కమ్మరి కుమ్మరి విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

